

# మీనాక్షి

రావు

**"మీనాక్షి ఎవరితోనో లేచి పోయిందట!"**

హైదరాబాదులో నెల రోజులుగా పనిమీద ఉండి, అప్పుడే తిరిగి వచ్చిన నాకు తమ్ముడు చెప్పిన ఈ వార్త చాలా ఆశ్చర్యం కలిగించింది నమ్మలేక పోయాను కాని ఎవరినోటమ్మట చూసినా ఇదే మాట.

వెంకన్నకాపుమీద జాలి వేసింది మీనాక్షి అంటే ప్రాణాలిచ్చేవాడు చెంపకు చారెడేసి కళ్ళూ పనుదీరిన ముక్కూ, తీర్చి దిద్దినట్లు కనుబొమ్మలూ కంటికి నిండుగా, తోటి వారిలో హుందాగా ఉండేది మీనాక్షి. ఆ కళ్ళలోని అమాయకత్వం మట్టుకు ఎదుటివార్ని ఇట్టే ఆకర్షించేది. అలాగని అమాయకురాలనుకొంటే, పొరపాటే అవుతుంది మాటకారి. కలుపు తీతల్లోనూ, ఊడ్పుల్లోనూ, కోతల్లోనూ, మీనాక్షి జట్టుదే పైచేయి పల్లెపదాలు పాడుతూ మీనాక్షి హుషారిస్తుంటే, ఎకరాలకి ఎకరాలు వాళ్ళ కాళ్ళక్రింద నలిగేవి. చేతుల మీదుగా పిండేవి. మీనాక్షి వాక్కు వాళ్ళకి బ్రహ్మవాక్కు.

మీనాక్షి అందానికి తోటి ఆడవాళ్ళు అసూయ పడేవారు. మీనాక్షి రూపం మగవాళ్ళ హృదయాల్లో గిలిగింతలు పెట్టేది వెంకన్న కాపు అదృష్టానికి చాలామంది అసూయ పడేవాళ్ళు మొదట్లో అలా బాధ పడిన వాళ్ళలో నేనూ ఒకణ్ణే కాని, రాను రాను వెంకన్నకాపు నామీద చూపుతుండే అభిమానం వల్లా, నా చదువుకి గౌరవ మిస్తూండడంవల్లా నా అభిప్రాయాల్ని మార్చుకొన్నాను. మీనాక్షిని గురించి ఆ తర్వాత నాకేవిధమయిన ఆలోచనలూ కలిగాయి కావు

అసలు వెంకన్నకాపు పరిచయం నాకు ఆమె ద్వారానే కలిగింది

నా చదువు పూర్తి కాగానే ఉద్యోగాలకి వెళ్ళడం ఇష్టం లేకపోయింది నాన్న కూడా పెద్దవాడై పోయాడు పొలాల్లో గట్రా తిరిగితే ఆయన ఆరోగ్యం పాడవుతుందేమో నన్న భయంచేత, ఉద్యోగాసక్తి ఏదో ఉంటే—దాన్ని కూడా పూర్తిగా పక్కకి నెట్టేసి, వ్యవసాయంలో దిగాను పైకి "నీ కెందుకురా ఈ బెడదలు?" అని ఆయన అన్నా, ఏదో ఇంటి పట్టున ఉంటాను గదా అని కొండంత సంబరపడ్డాడు మా అమ్మ సంగతి చెప్పనే అక్కర్లేదు

నేను వ్యవసాయంలో దిగడం చాలా మంది వూళ్ళో వాళ్ళకి ఇష్టంలేక పోయింది. 'చదువెందుకూ చట్టు బండలకీ ఇది ఆఫీసులో కూర్చుని పని చెయ్యడంకాదు 'వ్యవసాయం వ్యవసాయం' లని హేళన చేశారు అసూయతో—అందులోనూ నిజం లేకపోలేదు వ్యవసాయమంటే మాటలు కాదని, ప్రకృతితో జూదంలాంటిదని నాకు తర్వాత అనుభవంమీద తెలిసింది వాళ్ళు హేళన చేసిన కొద్దీ నాకు పట్టుదల పెరిగింది. పొలం పనులలో నాకంతగా అనుభవంలేదు. అయితే చిన్ననాటి నా స్నేహితుడు బసివిరెడ్డి నాకండగా నిల్చాడు.

వ్యవసాయం మొదలు పెట్టిన రోజునించీ కిట్టనివాళ్ళు, అసూయాపరులు నా కెన్నో ఆటంకాలు కలిగించారు లన్నీ బసివిరెడ్డి సహాయంతో ఎదుర్కొంటూ వచ్చాను ఊడ్పుల సమయం వచ్చేసరికి జనం దొరికారు కారు పక్క ఊళ్ళు వెళ్ళి రెండుసార్లు రెండు జట్లు జనాన్ని బేరమాడుకువస్తే, నామీద లేనిపోనివన్నీ చెప్పి వాళ్ళని తమ

## మీనాక్షి

కన్పైర్తి—లేచిపోయిందా? ఇదెలా సంభవం? నాకు మతిపోయింది. లోకంలో చిత్రమైన సంగతులు జరుగుతుంటాయి. ఎదుటివాడు చెప్తే సునాయాసంగా కట్టు కథలని కొట్టి పారేస్తాం. స్వంత అనుభవంలో జరిగితే కలో, నిజమో తెలియక మథన పడ్తాం. నేనూ అదే పరిస్థితిలో ఉన్నాను.

మామిడిచెట్టుకింద చుట్ట కాలుస్తూ, ఉదాసీనంగా ఉన్న వెంకన్నకాపు కనబడ్డాడు. నన్ను చూడ్డంతోటే చుట్ట అవతల పారేసి, లేచి వినయంగా అడుగులేసుకొంటూ వచ్చాడు. వెంకన్నకాపునే అడిగి తెల్సుకొందామన్న ధైర్యం లేకపోయింది. ఏమని అడిగేది? అయినా ఉండబట్టలేక అనేశాను"

"ఏం వెంకన్నకాపూ! నే విన్నది...".

"నిజమేబాబూ! దాని పూను నా దగ్గరెత్తకండి బాబూ! దాని ప్రేమంతా బూటకమని, ఇంత నీతిమాలినదని జన్మలో అనుకోలేదు!" వెంకన్నకాపు శూన్యంగా ఎటో చూస్తూ అన్నాడు.

"ఇంతకీ ఎవరితో......"

"వాడెవడో తెలిస్తే నెత్తురు కళ్ళజూస్తాను. అయిందేదో అయిపోయింది చినబాబుగారూ. పడమటి గాలి ఇదిగా ఉంది. కుప్పలు పడకొట్టేం




మీరాడు ఉతికే బట్టలన్నియు మెరిసే తెల్లగాను, పరిశుభ్రంగాను వుంటాయి; సర్ఫ్ యొక్క ఉతికే అధిక శక్తి వల్లనే. ముద్దల కొలదీ మరగ :. మీ చోళీలు, షర్టులు, చీరలు, పిల్లల బట్టలు...ప్రతిదీ అమిత తెల్లగాను, అతి శుభ్రంగాను వుంటుంది. సర్ఫ్‌తో ఇంట్లో ఉతుక్కోండి.

# సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకును

SU 36-140 TL

హిందుస్థాన్ లివర్ ఉత్పత్తి

చేస్తే బావుంటుంది" మాటలు తప్పించేశాడు. నాకూ వెంకన్న కాపుని మరి బాధ పెట్టడం ఇష్టం లేకపోయింది.

"రేపు ప్రొద్దున్న పడగొట్టించు" వెంకన్న కాపుతో చెప్పి ఇంటికి దారి తీశాను.

బసివిరెడ్డి వూళ్లో లేడు. నే వచ్చే ముందే ఏదో వూరు వెళ్ళాడుట. "కొంపదీసి బసివిరెడ్డి కాని....." అక్కడితోటే ఆగిపోయాను. అటు వంటి అనుమానం కలిగినందుకు చాలా బాధ పడ్డానుకూడా.

సంతకం చేయించుకొని, రిజిష్టర్డు కవరు ఇచ్చిపోయాడు పోస్టుమాన్. బసివిరెడ్డికి, రిజిష్టర్డు కవరు వ్రాయవలసిన అవసరమేముందా అని ఆశ్చర్యపడూ్తు కవరు చింపాను.

"రామం,

చిన్ననాటి నీ స్నేహితుడు నీకు దూరంగా ఉండి భయపడూ్తు, తన్ను తనే అసహ్యించు కొంటూ వ్రాస్తున్న ఉత్తర మిది. నే నిటువటిం నీచపు పనికి వడిగట్టానని తెలిసి నువ్వు బాధ పడ్తావు. అయినా ఈ లోకంలో నా బాధ తెల్పుకో డానికి నువ్వుతప్ప ఇంకెవరున్నారు?

మీనాక్షిని చూసిన రోజు దగ్గర్నించీ నే పడ్డ బాధ వర్ణనాతీతం. ఎప్పుడు, ఏవేళ ఏ పని చేస్తున్నా చిరునవ్వు చిందే ఆ మొహం, అమాయకత్వంతో కూడిన అందం, గడుసుతనం వ్యక్తం చేసే మాటలూ— నన్ను వెంటాడేవి. మీనాక్షి నా హృదయంలో అశాంతి రేపింది. ఆమెను నాలో లీనం చేసుకోవాలనే బలీయమైన వాంఛ నాలో ప్రబలింది. అరికట్టలేకపోయాను. ఆశక్తుణ్ణవడం చేత మనోనిగ్రహంలేకపోయింది. మంచి చెడులు ఆలోచించే శక్తి నశించిపోయింది.

హైద్రాబాద్ వెళ్ళావు నువ్వు. కోతలయి పోయాయి. పనలు మళ్ళలో ఎండుతున్నాయి. వెంకన్నకాపు రాత్రిళ్ళు పొలంలో పడుకొంటు న్నాడు.

పుచ్చపువ్వులా వెన్నెల ఉంది. చలిగా ఉంది. నిద్ర పట్టలేదు. మీనాక్షి కళ్లెదుట ఉన్నట్లని పించింది. వక్రమార్గం పట్టక తప్పలేదు.

ప్రశాంతంగా నిద్రపోతోంది మీనాక్షి. గూటిలో ఉన్న కిర్సనాయిలు దీపం కాంతి మీనాక్షి అందానికి జిలుగులు పెడ్తోంది.

నా కౌగిలిలో చికుకొన్క మీనాక్షికి మెలకువ వచ్చి, గుర్తించింది. దీనంగా ప్రార్థించింది. మొర పెట్టుకుంది. పెనుగులాడింది. అరవకుండా నోరు నొక్కేశాను. మీనాక్షి గోడు వినే సహనం, శక్తిలేని దుర్బలుణ్ణైపోయాను. తీవ్రమైన నా కోర్కెలకు బలైపోయింది మీనాక్షి.

"ఇంత జరిగింతర్వాత ఇక్కడుండడ మెందుకు? పదండి, పట్నం పోదాం" అంది మీనాక్షి. నన్ను నేనే నమ్మలేకపోయాను. మీనాక్షి నోటమ్మట ఆ మాటలు వచ్చినందుకు అదే రాత్రి రైలెక్కే శాము.

పట్నంలో రెండు రోజులు గడిచిపోయాయి. మూడోరోజు సాయంత్రం మల్లెపూలు కొని పెట్ట మంది. మురిసిపోతూ కొన్నాను. కొప్పులో పూలు తురుముకొని సింగారించుకుంది. సముద్రపొడ్డుకు వెళ్దామంది. టాక్సీ చేయించుకొని వెళ్ళాం. జన సమ్మర్దంగా ఉంది. "వీళ్ళందర్నీ చూస్తే భయంగా ఉంది. ఎవరూ లేనిచోటికి దూరంగా పోదాం పదండి" అంది. రెండు మైళ్ళు నడిచి నిర్మాను ష్యంగాఉన్న చోటు చేరుకొన్నాం.

కెరటాలు ఉవ్వెత్తుగా లేచి పడ్తున్నాయి. మీనాక్షి కేరింతాలు కొట్టింది. పరుగెత్తి ఆట లాడింది. ఇద్దరం అలిసిపోయాం. ఇసకలో పడు కొన్నాను. మీనాక్షి నా కళ్ళలోకి చూస్తూ, నా గుండెలమీద తల ఆన్చి పడుకొంది. చిలిపిగా నవ్వింది కమ్మగా, తీయగా మాట్లాడుతోంటే మైకం కమ్మినట్లయింది. హఠాత్తుగా గుప్పెడు ఇసుక తీసి కళ్ళలోకి కొట్టింది. హాస్యాని కనుకొన్నాను. గుండెలమీద బరువు తేలికయిపోయింది. కళ్ళు పది నిముషాలవరకు తెరవలేక బాధపడ్డాను. తమాయించుకొని చూసేసరికి మీనాక్షి లేదు. ఎప్పుడో సాగర గర్భంలో కలిసిపోయింది.

మీనాక్షి పట్నం వెడ్దామన్నప్పుడు పొంగి పోయాను. కాని, ఆ మాటలు ఇటువంటి ఘోరా నికి తలపెట్టి అందని గ్రహించలేకపోయాను. జీవి తంలో నేపెద్ద పొరపాటు చేసేశాను రామం. చక్కటి కాపురంలో చిచ్చు పెట్టాను. నిప్పు లాంటి మనిషి. నా చేతలకి ప్రాణా లర్పించింది. నేనూ అదే దారి పడ్డామనుకొన్నాను. ధైర్యం లేకపోయింది. పిరికివాళ్ళు తలపెట్టే పని ఆత్మహత్య అంటారు. కాని చేతులారా జీవితాన్నంతం చేసుకోవ డానికి ఎంత ధైర్యముండాలి? లాభం లేదు రామం. ఆ పని నేను చెయ్యలేకపోయాను. జీవితాంతమూ కఠోరమైన వేదన ననుభవిస్తూ, దొంగలాగ జీవించ వల్సిందే. అదే నాకు శిక్ష.

నువ్వు వస్తున్నావని తెల్సి, నే వూరు వదిలి వెళ్ళి నీకీ ఉత్తరం వ్రాశాను. ఎదుటబడి చెప్పే ధైర్యం లేక. రెండు రోజుల్లో వస్తున్నాను. నీ ఎదుట పడగానే ఏం చేస్తావో......?

నీ స్నేహితుడు
బసివిరెడ్డి"

ఉత్తరం చదివి నిర్ఘాంతపోయాను. ఎంత ఘోరం జరిగిపోయింది?! బసివిరెడ్డి ఎంత నీచానికి దిగిపోయాడు! 'నువ్వు మట్టుకు ఆశించలేదూ? నిగ్రహం ఉంది కాబట్టి నిలదొక్కుకొన్నావు. బసివి రెడ్డికి ఆ నిగ్రహం లేదు కాబట్టి దిగిపోయాడు. అంతరాంతరాల్లోంచి ఎవరో వెక్కిరించినట్లయింది.

వెంకన్నకాపు ధాన్యపు బస్తాలు బళ్ళ కెక్కించి తీసుకొని వచ్చాడు. కూలివాళ్ళు గాదెలోకి ధాన్యం నింపుతున్నారు. "వెంకన్నకాపూ! నీ మీనాక్షి నిప్పు లాంటి మనిషి" అరిచాను. కాని ఒక్కమాట కూడా పైకి రాలేదు. గొంతుకలోనే అణగారిపోయాయి. లాభంలేదు. బసివిరెడ్డి చిన్ననాటి స్నేహితుడు. వెంకన్నకాపు నిర్మలమయిన మనిషి. నిజం వెల్లడి చేసి దారుణ రక్తపాతానికి, అటుపైన జరిగేదానికి భీభత్సానికి నేను కారణభూతుడనవలేను. ఉత్త రాన్ని ముక్కలుగా చింపేశాను. ఈ రహస్యం నాతో అంతమయిపోవాల్సిందే. అయితే లోకం మీనాక్షిని కులట అంది. వెంకన్నకాపూ అలాగే అను కొంటున్నాడు. కాదని నాకు తెలుసు. ఈ సంగతి వెల్లడి చెయ్యలేని అసమర్థుణ్ణి నేను. ★

